**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28-01-2017.**

# <u>పోస్టల్ సర్వీస్ పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు టూటౌన్, సూర్యారావుపేట, సత్యనారాయణపురం, మాచవరం, పటమట, నున్న, గన్నవరం మరియు అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిల్లో మొత్తం 38 కేంద్రాల్లో ది.29.01.2017న పోస్టల్ సర్వీసెస్‌కు సంబంధించి పోస్ట్‌మెన్ మరియు మెయిల్ గార్డ్ పోస్టుల నియామకాలకు పరీక్షలు జరుగనున్నాయి.

ఈ పరీక్ష నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అంవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.యస్. గారు కమీషనరేట్ పరిధిలో వాత్ర పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద **<u>ది.29.01.2017 న '144(2) సి.ఆర్.పి.సి.సెక్షన్'</u>** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

" 144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రం వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు మరియు కర్రలు లేదా ఎటువంటి అయుధాలు, రాళ్ళు పట్టుకుని తిరుగరాదు.

--xx--